BHAVAVEENA, Spl. Issue
Vol.19, Issue-8, August 2022
ISSN No.; 2456-4702 - RNI No.APTEL/2003/12253

భావవీణ

UGC CARE List Group - I Journal
under Arts and Humanities Category

## విషయ సూచిక

1. చరిత్రకెక్కని స్వాతంత్ర్య సమరయోధుడు "అల్లూరి సత్యనారాయణ రాజు" - ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ 1

2. మాకొద్దీ తెల్లదొరతనం గేయం - జాతీయోద్యమంపై ప్రభావం - డా. ఇ. వాసు 4

3. కరుణశ్రీ జాతీయోద్యమ కవిత్వం - డా. గుమ్మనూరు ఉషారాణి 7

4. జాతీయోద్యమ జయపతాక - రాయప్రోలు కవిత- డా. కరణం శ్రీనివాసులురెడ్డి 10

5. భారత జాతీయోద్యమ సాధనలో తొలి తెలుగు సాహితీ కిరణం -
చిలకమర్తి లక్ష్మీ నరసింహం, డా. పి. జయచంద్రుడు, 13

6. జంధ్యాల పాపయ్య శాస్త్రి "దేశభక్తి" - డా. కె. ఈశ్వరబాబు 16

7. జాతీయోద్యమంలో తెలుగు వారి పాత్ర - డా. ఎన్. భీమన్న 19

8. ఆంధ్రా సాహిత్యంలో దేశభక్తి కవిత్వము - డా. వి. కృష్ణవేణి 21

9. నేనూ నా దేశం - విప్లవ పార్టీ గదర్ ఆవిర్భావం - డా. మన్యం నరసింహులు 24

10. స్వాతంత్ర్యోద్యమం తెలుగు కవులు - డా. పి. కుమారి నీరజ 27

11. ఆంధ్రుల జాతీయోద్యమ కవిత్వం - డా. డి. యువశ్రీ 31

12. రథచక్రాలు నవలలో చిత్రితమైన జాతీయోద్యమం - ఒక విశ్లేషణ - డా. ఎం. రాఘవరెడ్డి 34

13. ధీశాలి, దేశబాంధవి - దువ్వూరి సుబ్బమ్మ - జి. మాధవీలత 38

14. దేశభక్తుడు, జాత్యాభిమాని జాషువా- ఐ. సజని 41

15. జాతీయోద్యమ కవిత్వం - విహంగవీక్షణం - డా. యు. రమ్యజ్యోతి 44

16. జాతీయోద్యమ సాహిత్యం - కవులు - డా. దార్లపూడి శివరామకృష్ణ 47

17. జాతీయోద్యమంలో తెలుగు కవి - డా. బి. శ్రీనివాసులు నాయక్ 49

18. జాతీయోద్యమ స్ఫూర్తి కావ్యాలు - కవుల పాత్ర - కవాడపు లలిత 51

19. పుట్టపర్తి రచనల్లో జాతీయోద్యమ స్ఫూర్తి - డా. హరీష్ కుమార్ శ్రీధర 54

20. జాతీయోద్యమంలో తెలుగు కవుల కవిత్వం - ఒక అవలోకనం - ఎం. రాధాకుమారి 57

21. స్వాతంత్ర్య పోరాటంలో తెలుగు కవుల పాత్ర - ఒక సమీక్ష - డా. డి. సునీతాదేవి 60

22. భారతదేశ స్వాతంత్ర్యోద్యమ సాహిత్యంలో కృష్ణశాస్త్రి కవిత్వం - ఆర్. విజయకుమారి 63

23. జాతీయోద్యమంలో తెలుగు కవిత్వం పాత్ర - పి. కేశవులు 66

24. స్వాతంత్ర్య ఉద్యమములో తెలుగు ప్రాభవపు ప్రభావము - డా. పి. రేవతి రెడ్డి, డా. సి. యన్. లత 69

25. జాతీయ ఉద్యమంలో తెలుగు కవిత్వం పాత్ర - డా. సీతా విజయులు రెడ్డి ,
డా. పి. వెంకటేశన్, డా. జి. గంగయ్య 72

BHAVAVEENA, Spl. Issue
Vol.19, Issue-8, August 2022
ISSN No.; 2456-4702 - RNI No.APTEL/2003/12253



UGC CARE List Group - 1 Journal
under Arts and Humanities Category

# స్వాతంత్ర్య ఉద్యమములో తెలుగు ప్రాభవపు ప్రభావము

డా.పి.రేవతి రెడ్డి, చరిత్ర అధ్యాపకురాలు, విశ్వోదయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వెంకటగిరి
డా.సి.యన్.లత, ఆంగ్ల అధ్యాపకురాలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కార్వేటినగరం

"సాహిత్యం, కళలు సమాజంలోని పొరల్లోకి చొచ్చుకొని పోవాలి. ఆయా ప్రాంత పరిస్థితుల్ని బట్టి వాటి రూపాలను మార్చుకోవాలి" లెనిన్

స్వాతంత్ర్య దినోత్సవాలు మనమంతా ఎంతో వైభవంగా జరుపుకుంటున్నాము. ఈ వైభవానికి కారణమైన మన మహోన్నత నాయకులు ప్రాణ త్యాగం చేయడమే కాదు, మరికొందరు తమలోని స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని కవితల రూపంలో, వ్యాస రచనలలో, పత్రికారంగా నైపుణ్యంలో భారతీయులను పోరాట యోధులుగా మార్చి, సమసమాజం నిర్మాణం వైపు ఉత్తేజితులనుగా చేసి కాలానుగుణంగా కనుమరుగై పోయారు. సంస్కృతంలో అద్భుతమైన శ్లోకం ఒకటి ఉన్నది.

**"ఫలస్య కారణం పుష్పమ్**
**ఫలమ్ పుష్ప వినాశకమ్**
**జ్ఞానస్య కారణం కర్మ**
**జ్ఞానం కర్మ వినాశకమ్**

కాయో... పండో... రావాలంటే పూవు కారణమవుతుంది. అలాగే జ్ఞానం రావాలంటే... కర్మలను ఆచరించాలి అంటే.. సుకర్మలు లేదా దుష్కర్మలైనా కావచ్చు.

అందుకే... భగవద్గీతలో "కర్మణ్యేవాధికారస్తే ... అను శ్లోకంలో మనిషి తన పనులను నిష్కల్మషమైన దృష్టి కలిగి నిర్వహించాలి. వాటి ఫలితం కోసం చూడరాదని శ్రీకృష్ణభగవానుడు సూచించారు.

పండు వచ్చిన తరువాత పూవుకు స్థానముండదు. అట్లే జ్ఞానము వచ్చాక చేసిన కర్మతో పని ఉండదు. అయితే చేసిన పని మనం మరచి పోయినా ఫరవాలేదు. ఇతరులు మరచిపోతే.... వారిని కృతఘ్నులని పిలువబడుదురు.అందుకే స్వాతంత్ర్య వచ్చాక అంతకు ముందు పోరాడిన యోధులను మరచిపోతే.... మనం భారతీయులం కానేకాము.

ఆ అంతఃకరణ శుద్ధి నేటి భారతీయులలో ఎంతమందికి ఉన్నదని? ప్రశ్నించుకొనే స్వాతంత్ర్యం ఎంతమందికి ఉంది. అందుకే మనం మరచిపోయిన స్వాతంత్ర్యోద్యమ నాయకులను ... వారు చూసిన .... పడిన కష్టాలను, త్యాగాలను గుర్తు చేసుకొనే యోగమే.... ఇలాంటి సదస్సుల నిర్వహణ.

అన్నట్లు మన దేశ సామాజిక పరిస్థితుల కన్వయించి చూసుకుంటే ప్రజా రచయితల భుజస్కంధాలపై గురుతర బాధ్యత ఎంతైనా వున్నదనేది నేటి మన సామాజిక పరిస్థితులే గుర్తు చేస్తున్నాయి. ఈ స్వతంత్ర్య దినం సందర్భంగా కవులుగా కర్తవ్యాన్ని మరొక్క సారి మననం చేసుకుందాం. స్వతంత్ర్య పోరాట కాలం నాటి తెలుగు సాహిత్యాన్ని అవలోకిద్దాం. మన దేశానికి వర్తకానికి వచ్చిన ఆంగ్లేయులు 1857 కల్లా దేశమంతటినీ ప్రత్యక్షంగానో పరోక్షంగానో తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. వారి పాలన వలన ప్రజలు కష్టనష్టాలకు గురయ్యారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కవులు రచయితలు స్పందించుట పరిపాటి. పారతంత్ర్యాన్ని పారదోలేందుకు కవుల కలాలు కాహళాలై జనంలో చైతన్యాన్ని పాదుకొల్పాయి. ఆంగ్లేయుల సామ్రాజ్యవాదాన్ని నిరసించిన తెలుగు కవి వారిని .... సామ్రాజ్య క్షుధా బాధితుల్ అని ఈసడించాడు. ఇలా జాతీయోద్యమ కవిత్వం ఆరంభమైంది. ఈ సాహిత్యానికి సహకరించిన కృష్ణాపత్రిక, జమీన్ రైతు, ఆంధ్ర భాషా సంజీవని, వివేకర్ధిని, గోల్కొండ, విశాలాంధ్ర మొదలైన పత్రికలు దోహదమయ్యాయి. జాతీయోద్యమ సాహిత్యం 1910 నాటికే మొదలయింది. తొలి పద్యాల్లో ఒకటిగా భావించే, చిలకమర్తి సుప్రసిద్ధ పద్యం భరతఖండంబు చక్కని పాడియావుతో పోల్చినాడు. ఈ దేశ ప్రజలు లేగదూడలై ఏడుస్తుంటే, తెల్లదొరలు వారి మూతులు బిగించి పాలు పితుకుతున్నారనే చమత్కారం ఉంది. 1907లో లాలాలజపతిరాయ్ అరెస్టయినప్పుడు చెరసాలల్ పృథుచంద్రశాల లెయగున్....." అన్నాడు చిలకమర్తి లక్ష్మీనరసింహం.

లోకమాన్య తిలక్, గోఖలే, గాంధీజీ మొదలైన నాయకుల పిలుపు మేరకు ఎందరో దేశభక్తులు స్వాతంత్ర్యోద్యమ యువనికపై ఉదయించారు. గాడిచర్ల హరిసర్వోత్తమరావు. కొండా వెంకటప్పయ్య, పుచ్చలపల్లి సుందరయ్య, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, టంగుటూరి ప్రకాశం, కాశీనాథుని నాగేశ్వరరావు. పొట్టిశ్రీరాములు, అయ్యదేవర కాళేశ్వరరావు తదితరులు స్వరాజ్యశంఖం పూరించారు. దువ్వూరి సుబ్బమ్మ, దు[illegible]బాయి తదితర మహిళలూ స్వాతంత్ర్యోద్యమంలో తమదై[illegible] పాత్ర పోషించారు. ఉద్యమంలో పాల్గొనే పురుషులకు స్త్రీలు వీ[illegible]తిలకం దిద్ది స్వరాజ్య సమరంలో పాల్గొనమనేవారు. త్రిపురనేని [illegible]మస్వామి రాసిన 'వీరగంధము దెచ్చినారము / వీరుడెవ్వరో తెల్పుడి / పూసిపోదుము మెడను

చైతుము / పూల దండలు భక్తితో......' ఈ పాట ఆ దృశ్యాన్నే కళ్ళకు కడుతుంది. సహాయ నిరాకరణోద్యమ నేపథ్యంలో 1921 మార్చి 31న విజయవాడలో జరిగిన ప్రత్యేక కాంగ్రెస్ సమావేశానికి గాంధీజీ హాజరయ్యారు. ఈ సభలోనే పింగళి వెంకయ్య తాను రూపొందించిన జాతీయ జెండాను గాంధీజీకి అందించారు. మాగంటి అన్నపూర్ణమ్మ తన ఒంటిమీద బంగారు ఆభరణాల్ని తిలక్ స్వరాజ్య నిధికి అందజేశారు. వందేమాతరం, హోంరూల్, సహాయ నిరాకరణ, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో తెలుగువారు ఎందరో పాల్గొన్నారు. జైళ్ళ పాలయ్యారు. లాఠీ దెబ్బలు రుచి చూశారు. ఉద్యమానికి మరింత ఉత్తేజాన్నిచ్చే కవిత్వం కూడా వచ్చింది. జంధ్యాల పాపయ్య శాస్త్రి గాంధీజీ అహింసా మార్గానికి ప్రపంచమంతా దోసి లొగ్గిందంటారు. మా కొద్దీ తెల్లదొరతనము అంటూ గరిమెళ్ళ సత్యనారాయణ పాట చారిత్రాత్మక పాత్ర పోషించింది. అది సామాన్య ప్రజల వాణిగా స్వాతంత్ర్య సమర శంఖారావంగా మార్మోగింది.

పల్లవి: మా కొద్దీ తెల్లదొరతనము దేవమాకొద్దీ తెల్ల దొరతనము

అనుపల్లవి: మా ప్రాణాలపై పొంచిమానాలు హరియించే ॥మాకొద్దీ॥

జానపద బాణీలో సూటిగా హృదయానికి తాకే రీతిలో గరిమెళ్ళ గేయాన్ని పాడుతుంటే ప్రజలు ఉగ్రూతలూగే వారంటే ఆశ్చర్యపడనక్కరలేదు. తెల్లదొరల 160 ఏళ్ళ దౌర్జన్యాల్ని కళ్ళకు కడుతూ 160 పాదాలుగా సాగే ఈ పాట ప్రపంచ సాహిత్యంలో అతిపెద్ద పాటగా చరిత్ర కెక్కింది. గరిమెళ్ళ నిజజీవితంలో దుర్భరదారిద్ర్య బాధతో అన్నమాటలు

**"కొందరు త్యాగము చేయవలె,**
**కొందరు దారిద్ర్యముతో నశించవలె,**
**పూర్తిగా నాశనమైన గాని దేశమునకు స్వరాజ్యం రాదు"**

అంటూ తన యావజ్జీవితము స్వాతంత్ర్యసమరానికి ధారపోసి, బ్రిటిష్ సామ్రాజ్యవాదులను గడగడలాడించి అనేక ఏండ్లు జైలు శిక్షలు అనుభవించిన జాతీయ కవి గరిమెళ్ళ. చివరకు కటిక దారిద్ర్యంతో 18 డిసెంబర్ 1952లో చోటుగానని చోట మద్రాసు మహానగరంలో చనిపోయారు. ఉమ్మడి రాష్ట్రంలో కనీసం స్మారకచిహ్నాం కూడా ఏర్పరచలేదు. తెల్ల, నల్ల పాలకుల వర్గ స్వభావంపై ఆలోచించడం మన కనీస కర్తవ్యం. అట్లాగే కన్నె గంటి హనుమంతు పుల్లరి వ్యతిరేక పోరాటంలో పోలీసుల కాల్పుల్లో వీరమరణం పొందాడు.

తెలుగువారి గుండెలను మండించి పౌరుషాగ్ని జ్వాలలు రగిలించిన విప్లవాగ్ని 'అల్లూరి సీతరామరాజు' గిరిజనులతో కలిసి బ్రిటిష్ వారిపై తిరగబడి వీర మరణం పొందాడు. ఆ పోరాటంపై 'రాచరికపు రక్కసి కరమ్ములు సాచి అమాయక ప్రజన్ / దోచు పర ప్రభుత్వమ్మును దోచిన రాజుల చిన్న వాడా!' అని అల్లూరిని ప్రశంసిస్తారు కరుణశ్రీ.

మద్రాసులో సైమన్ కమిషన్ బహిష్కరిస్తూ సాగించిన నిరసన ఉద్యమంలో పోలీసులు గుళ్ళ వర్షం కురిపించారు. ఆ కాల్పుల్లో ఒక యువకుడు మరణించాడు. అతణ్ని చూసేందుకు వెళ్తున్న టంగుటూరిపై పోలీసులు తుపాకులు ఎత్తారు. అప్పుడు ప్రకాశం 'దమ్ముంటే కాల్చండి" అంటూ రొమ్ము చూపించాడు. ఈ ధైర్యసాహసాలే ఆంధ్రకేసరిగా నిలిపాయి.

**"ఏ దేశమేగినా ఎందుకాలిడినా / ఏ పీఠమెక్కినా ఎవ్వరెదురైనా / పొగడరా నీ తల్లి భూమి భారతిని నిలుపరా నీ జాతి నిండు గౌరవము"!**

అంటూ రాయప్రోలు సుబ్బారావు నినదించారు. స్వాతంత్ర్య పోరాటం సాగుతున్న రోజుల్లో మూడు రంగుల జెండా కనిపించినా, తలపై ఖద్దరు టోపీ ధరించినా ఆంగ్లేయులకు యుద్ధరంగంలో శత్రుకేతనంలా కనిపించేది. తమ అధికారాన్ని ధిక్కరిస్తున్నట్లుగా భావించి విపరీతంగా కొట్టేవారు. ఆ దెబ్బలకు తోట నరసయ్యానాయుడు చనిపోయాడు.

**"ప్రాణముంటే, అభిమానముంటే మనప్రాణములైనన్**
**బలియొసంగి జెండా ఎత్తర,**
**జాతికి ముక్తిర నిండుగ శక్తిర, నిల్వర కీర్తి"**

అంటూ గురజాడ రాఘవ వర్మ జాతీయజెండా గౌరవాన్ని కాపాడాలని ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడేలా చేసింది. 1947 ఆగస్టు 14 అర్ధరాత్రి దాటి ఆగస్టు 15 ప్రవేశించగానే భారతదేశం స్వతంత్ర దేశంగా అవతరించింది.

మాడపాటి, బూర్గుల, రావి నారాయణరెడ్డి, దేవులపల్లి తదితరులు నిజాం రాజుకు వ్యతిరేకంగా ఉద్యమించారు. ప్రజా వ్యతిరేకతను అణచివేయడానికి నిజాం ప్రోద్బలంతో ఖాసీం రజ్వీ నేతృత్వంలో రజాకార్లు ఎన్నో అకృత్యాలకు పాల్పడ్డారు. ఇదే సమయంలో కమ్యూనిస్టులు సాయుధ పోరాటాన్ని ప్రారంభించారు. పీడనకు వ్యతిరేకంగా ఎందరో కవులు కలాలతో గళాలు వినిపించారు.

దాశరథి రాసిన **'చిల్లరదేవుళ్ళు, మోదుగుపూలు, మాయజలతారు, జనపథం'** నవలలు తెలంగాణ ప్రజల జీవితం–పోరాటాన్ని అద్భుతంగా చిత్రిస్తూ ప్రజలను చైతన్య వంతం చేసినాయి.

వరంగల్లులో మొగిలయ్య గౌడ్ దేశానికి స్వాతంత్ర్యం

వచ్చిన సందర్భంగా వరంగల్ కోటపై జాతీయ జెండాను ఎగురవేస్తుండగా వెనుక నుంచి రజాకార్లు వెళ్ళి మొగిలయ్యను బల్లెంతో పొడిచి దారుణంగా హత్యచేశారు. తెలంగాణలో జాతీయ జెండా వీరుడుగా మొగిలయ్య ప్రసిద్ధి చెందాడు. దానికి స్పందిస్తూ .......... చందాల రామకవి.

**"నవాబులకు స్థానం లేదు -**

**యిమ్మంచు అడిగెడిదిక లేదుగానమ్ము గాది బాణమ్ము**

**సంగ్రామమునకు పయనమ్మ రానిమ్ము దేవుడే కానిమ్ము......**

**బారుఫిరంగులు మ్రోగినాబాంబుల వర్షం కురిసినా....**

**ఎత్తిన జెండా దించబోం"** అని వ్రాశారు.

ఇంత పెద్ద పోరాటంలో అడుగడుగున కవులు, రచయితలు ప్రజల్లో దేశభక్తిని రేకెత్తించే రచనలు చేశారు. భారతదేశం ఉన్నన్నాళ్ళూ జాతీయోద్యమ కవిత్వం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం.

శ్రీశ్రీగారు 1973లో "అల్లూరి సీతరామరాజు" అనే సినిమాకు రచించిన.......

**"తెలుగు వీర లేవరా ...... దీక్షభూని సాగరా**

అనే గీతం జాతీయ స్థాయిలో ఉత్తమ గీతంగా గౌరవం పొందినది. జాతీయ స్థాయిలో తెలుగు సినీగీతానికి ఆ గౌరవం దక్కడం అదే ప్రథమం. ఆలపించిన వారు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు గారు మరియు వి.రామకృష్ణ గారు. ఇప్పటికీ ఆ పాట జాతీయపండుగల సందర్భంగా దశదిశలా వినబడుతూనే ఉంటుంది.

ఈ దేశం .... ఈ రాజ్యం .....
నాదే అని చాటించి....
ప్రతి మనిషి తొడలుగొట్టి
శృంఖలాలు పగులగొట్టి
చురకత్తులు పదును పట్టి.....
తుది సమరం మొదలు పెట్టి....
సింహాలై గర్జించాలి
సంహారం సాగించాలి ...... అంటూ సాగిన గీతం

ప్రతి తెలుగు వాడినేకాదు, ప్రతి భారతీయునికి భాష తెలియకపోయినా స్ఫూర్తి గీతంగా నిలుస్తుంది. అంటే భారతదేశానికి ..... భారతీయతకు విదేశీయుల నుంచి ముప్పు వాటిల్లిందంటే ... ఏ తెలుగువాడు ఊరుకోడని ... తన వంతు పాత్రను నిర్వహిస్తాడని చెప్పవచ్చు. ప్రతి తెలుగు కవి తనలోని భావోద్వేగాన్ని చుర కత్తులతో పదనుపెట్టి భావోద్రేకాన్ని తను కలం నుంచి పదాలుగా ఝుళిపించగలడు.

మన త్రివర్ణ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య గారు శాశ్వత కీర్తిని పొందారంటే...... ఇంతకంటే ఘనత భారతీయులకు తెలుగు వారు చేసిన పట్టాభిషేకం కాదని ఎవరనగలరు?

* * *

# శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల

Azadi Ka Amrit Mahotsav

పలమనేరు, చిత్తూరు జిల్లా

Indian Council of Social Science Research

# భావవీణ ప్రత్యేక సంచిక

Journal of Literary, Culture & Language Studies

Vol.19 Issue. 08 Spl.Edition - August 2022 - ISSN No.2456-4702

**ICSSR Sponsored Two Day National Seminar**

**"Role and Inspiration of Telugu Poetry and Poets in Attaining Indian Independance"**

ఐసియస్‌యస్‌ఆర్ రెండు రోజుల జాతీయ సదస్సు

**"స్వాతంత్ర్య సాధనలో తెలుగు సాహిత్యం, కవుల పాత్ర"**

**18 & 19 ఆగష్టు, 2022**



నిర్వహణ

డా॥ ఇ.వాసు

తెలుగు శాఖ

శ్రీవర్ర చెన్నారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలమనేరు, చిత్తూరు జిల్లా